వెల్గటూర్: పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న వెల్గటూర్, ఎండపల్లి మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గొల్లపల్లి: మండల కేంద్రంలో మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

వెల్గటూర్/గొల్లపల్లి, మార్చి 5: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వెల్గటూర్, ఎండపల్లి, గొల్లపల్లి మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్, చల్లూరి రాంచందర్‌గౌడ్, గొల్లపల్లి ఎంపీపీ నక్క శంకరయ్య, జడ్పీటీసీ జలంధర్, రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశ్, ప్యాక్స్ చైర్మన్లు గోలి రత్నాకర్, వెంకట మాధవరావు, మాజీ సర్పంచ్ మారం జలేందర్‌రెడ్డి, నాయకులు జుపాక కుమార్, కోడి గంగయ్య, కుమ్మరి వెంకటేశ్, చింతల తిరుపతి, కొప్పుల సురేశ్, ఏలేటి చంద్రారెడ్డి, మేర్గు జాని, ఎండీ రియాజ్, రంగు తిరుపతి, పోడేటి రవి గౌడ్, అల్లె వెంకటేశ్, పడిదం నారాయణ, ఇప్పల రాజ్ కుమార్, కృష్ణ, భాస్కర్, హరీశ్, సతీశ్, చరణ్, రమణయ్య, అంజి, దేవేందర్, తిరుపతి, గంగాధర్, హన్మాండు పాల్గొన్నారు.

కొప్పులను గెలిపించుకుంటాం

ధర్మపురి, మార్చి 5: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బుగ్గారం మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్, పట్టణాధ్యక్షుడు సత్తయ్యగౌడ్, నాయకులు ఎండీ రహమాన్, మల్లేశం, పూర్ణచందర్, సంజీవ్‌కుమార్, మిట్లపెల్లి సత్యనారాయణ రావు, సుజాత, తిరుపతి, రాజేందర్, విజయలక్ష్మి, శ్రీలత, చుక్కారెడ్డి, వంశీధర్, తిరుపతిగౌడ్, శ్రీనివాస్, రాజయ్య, మల్లయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలి

- కలెక్టర్ యాస్మిన్ బాషా
- వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు

జగిత్యాల, మార్చి 5: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏ ఎం రిజ్వి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ దివాకర హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గతంలో ప్రజా పాలన దరఖాస్తుల్లో వివరాలు సరిగ్గా నమోదు చేయని వారు తిరిగి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందజేయాలని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్ వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి వివరించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఈడీఎం మమత, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఏర్పాట్లు చేయాలి

ధర్మపురి, మార్చి 5: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆమె వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, టెంట్లు, మంచినీటి వసతి కల్పించాలని ఆలయ ఈవో శ్రీనివాస్‌ను ఆదేశించారు. గోదావరి నది ప్రాంతంలో భక్తుల కోసం పందిళ్లు వేయించాలని సూచించారు. హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ డీఎం సునీతను ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. పట్టణంలో వివేకానంద చౌరస్తా వద్ద చేపట్టిన సర్కిల్ ప్రమాదకరంగా ఉందని, వెంటనే తొలగించాలని మున్సిపల్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడానికి ముందుకు వచ్చిన వర్తకులు, రైస్‌మిల్లర్లను కలెక్టర్ అభినందించారు. డీఎస్పీ రవిచంద్రన్ మాట్లాడుతూ, ఉత్సవాలకు ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణలో నలుగురు సీఐల ఆధ్వర్యంలో 350 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య, దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నీటిపారుదల శాఖ డీఈఈ నారాయణరెడ్డి, ఆర్అండ్‌బీ జేఈ సతీశ్, దేవస్థానం రెనొవేషన్ కమిటీ సభ్యులు గునిశెట్టి రవీందర్, చుక్క రవి, వేముల నరేశ్, అక్కనపల్లి సురేందర్, నాయకులు జక్కు రవీందర్, లక్ష్మణ్, రాజు, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ యాస్మిన్ బాషా, అధికారులు

'అభయ హస్తం' హామీలు అమలు చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, మార్చి 5: కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లిలో నల్ల పోచమ్మ ఆలయం వద్ద బోర్ మోటర్‌కు రూ.1.50 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను అంబేద్కర్ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు చిట్ల రమణ, మ్యాకల శేఖర్, మైలారపు రాజు, మ్యాకల గంగాలచ్చం, మైదారపు రాజయ్య, కుంటాల చిన్నరాజం, కుంటాల శేఖర్, మ్యాకల వెంకటరాజు, పసుల రాజు, గంగాధర్, రిషేందర్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

తాగు, సాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

రాయికల్, మార్చి 5: మండలంలో తాగు, సాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి-సురేందర్ నాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే, ఎంపీపీ అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎంపీవో సుష్మ, తహసీల్దార్ ఖయ్యూం, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ప్యాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, ముత్యం రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మల్లన్న జాతర

మెట్‌పల్లి రూరల్, మార్చి 5: ఆత్మకూర్‌లో నాలుగు రోజులుగా జరుగుతున్న మల్లన్న జాతర మంగళవారం ముగిసింది. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను యాదవ, యాదవ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

కదనబేరి సభకు తరలిరావాలి

- ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలి
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- కొడిమ్యాల, మల్యాల మండలాల కార్యకర్తలతో సమావేశం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, మార్చి 5: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 12న నిర్వహించే కదనభేరి బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని నాచుపల్లి గ్రామంలో మంగళవారం ఆయన కొడిమ్యాల, మల్యాల మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. రెండు మండలాల నుంచి 4 వేల మందిని తరలించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పులి వెంకటేశంగౌడ్, జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ రాంమోహన్‌రావు, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, బండ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్, నాయకులు అంకం రాజేశం, ఒల్లాల లింగాగౌడ్, మిట్టపెల్లి సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-AII
CHANGE OF NAME
★I, SYEDA ASHRAFUNNISA MASSARRAT, W/o. Syed Mohiuddin Quadri, Resident of H.No. 1-1-5, Shahsab Street of Karimnagar Town and District, Telangana, India. Changed My Name from SYEDA ASHRAFUNNISA to SYEDA ASHRAFUNNISA MASSARRAT.
NT-319985
★We PEDDAMALA RAVI & SUJATHA, R/o. 8-61, Gudem, Mustabad, Rajanna Sircilla, TS, have Changed My Son's Name from PEDDAMALA AYAAN to PEDDAMALA VEDANSH.
NT-328075
★I, MANDALA SHIRISHA, R/o. 1-161, Kothapally, Karimnagar, TS, have Changed My Name as MANDLA SHIRISHA REDDY, W/o. Mandala Chakradhar Reddy.
NT-328075
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పసుపు క్వింటాలు @ రూ. 14,595

మెట్‌పల్లి,మార్చి 5: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు కాడికి క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 14,595, కనిష్టంగా రూ. 3 వేలు, పసుపు గోళకు గరిష్టంగా రూ. 12,591, కనిష్టంగా రూ. 3 వేలు, పసుపు చూరకు గరిష్టంగా రూ. 11,801, కనిష్టంగా రూ.7,112 పలికింది. 1122 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు చేపట్టినట్లు మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సంప్రదించాలి

రాయికల్, మార్చి 5: గ్యాస్ రాయితీ, గృహజ్యోతి కింద జీరో విద్యుత్ బిల్లు (200 యూనిట్లలోపు వినియోగించిన వారికి) రాని వారు మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారు ఆధార్, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రసీదు, గ్యాస్ కనెక్షన్ బుక్, మార్చి నెల కరెంటు బిల్లు, దరఖాస్తు ఫాంలో నమోదు చేసిన నంబర్ గల మొబైల్‌తో ప్రజాపాలన సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం, మార్చి 5: అమ్మక్కపేట గ్రామంలో వంజరి సంఘ భవన నిర్మాణానికి రూ.లక్ష చెక్కును రాష్ట్ర వంజరి సంఘం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ బొమ్మల శంకర్ మంగళవారం సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయనను సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కరిపె సత్యనారాయణ, రాజేందర్, ప్రసాద్, నాగయ్య, మల్లేశ్, నర్సయ్య, నవీన్, వెంకటేశ్వర్లు, భూమేశ్వర్, చిన్నయ్య, నరేశ్, బలరాం పాల్గొన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మెట్‌పల్లి రూరల్, మార్చి 5: పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సూచించారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మకూర్, మెట్లచిట్టాపూర్, విట్టంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో సమస్యలు, కావాల్సిన వసతులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ఇబ్రహీంపట్నం, మార్చి 5: గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎర్దండి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో విద్యార్థుల వీడియో వైరల్

కోరుట్ల, మార్చి 5: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ తీరుతో ఇబ్బందులు పడుతున్నామని, తమ ఇబ్బందులు ఏకరువు పెడుతూ డిగ్రీ కళాశాలల కమిషనర్‌ను ఉద్దేశిస్తూ విద్యార్థులు మాట్లాడిన వీడియో క్లిప్పింగ్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ నీలి వాసవిని వివరణ కోరగా కళాశాలలో తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నట్లు తెలిపారు. వాష్‌రూమ్‌లు శుభ్రంగా ఉన్నాయని, కొంతమంది విద్యార్థులే ఫ్రెషర్స్ డే జరుపుకోవడం సరికాదని, అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు కలిసి జరుపుకోవాలని సూచించినట్లు వివరించారు. ఔరంగబాద్‌లోని అజంతా, ఎల్లోరా సందర్శనకు వెళ్లేందుకు అనుమతి లేదని వారించాను తప్ప విద్యార్థులపై తమకు ఎలాంటి ద్వేషం లేదని చెప్పారు.

మల్లికార్జునస్వామి అగ్నిగుండాలు

కథలాపూర్, మార్చి 5: చింతకుంట గ్రామంలో మంగళవారం మల్లికార్జునస్వామి అగ్నిగుండాలు, జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

'కొప్పుల గెలుపునకు సైనికుల్లా పని చేయాలి'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత రమణారావు

పెగడపల్లి, మార్చి 5: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, సింగిల్ విండో చైర్మన్ వోరుగంటి రమణారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పెద్దపల్లి ఎంపీ టికెట్ కొప్పుల ఈశ్వర్‌కు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శోభాసురేందర్‌రెడ్డి, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు నరెందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, స్వామి, సత్తయ్య, తిరుపతి, రాజేశం, రాజశేఖర్, రవీందర్, మహేందర్, దేవయ్య, రాజు, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ, జమున, లక్ష్మి పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో అట్టహాసంగా 'ఎలిగేన్స్'

ప్రతిభ చూపిన విద్యార్థులతో అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల, మార్చి 5: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కృష్ణానగర్, విద్యానగర్ అల్ఫోర్స్ పాఠశాలల ఆధ్వర్యంలో మంగళవారం 'అల్ఫోర్స్ ఎలిగేన్స్' కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. సరస్వతీ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు చక్కెర కర్మాగారం పరిశీలనకు రానున్న కమిటీ బృందం

మల్లాపూర్, మార్చి 5: ముత్యంపేట చక్కెర కర్మాగారం పునరుద్ధరించడానికి ప్రభుత్వం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధ్యక్షతన ఓ కమిటీ వేసిన సంగతి తెలిసిందే. కాగా, కమిటీ బృందం బుధవారం చక్కెర కర్మాగారం పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎస్ఐ కిరణ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, మార్చి 5: చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన పూదరి సురేందర్ హెచ్ డీఎఫ్‌సీ ఎన్ఆర్ఐ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నాడు. కాగా, ఇటీవల మృతి చెందగా బీమా సొమ్ము రూ.10,61,000 మంజూరైంది. సురేందర్ భార్య భావనకు మంగళవారం హెచ్‌డీఎఫ్‌సీ ఆర్ఎం నరేందర్, సీనియర్ సేల్స్ మేనేజర్ గోపాలకృష్ణ, ఏజెన్సీ మేనేజర్ రమేశ్ చెక్కు అందజేశారు.

ప్రతిభావంతుడికి సత్కారం

పెగడపల్లి, మార్చి 5: వెంగళాయిపేటకు చెందిన ఎండీ షరీఫ్ ఇటీవల నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా, మంగళవారం గ్రామస్తులు సన్మానించి, అభినందనలు తెలిపారు. హెచ్ఎం కృష్ణంరాజు, ఎంపీటీసీ సుప్రియ-తిరుపతి, మాజీ సర్పంచ్ సులోచన-తిరుపతి, పంచాయతీ కార్యదర్శి కిరణ్, నాయకులు మల్లేశం, రాజేందర్, రాజిరెడ్డి, మల్లయ్య, తదితరులున్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

వెల్గటూర్, మార్చి 5: మహా శివరాత్రికి కోటి లింగాలకు వచ్చే భక్తులకు చేపట్టే ఏర్పాట్లపై ప్రత్యేకాధికారి, తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రవీందర్ రెడ్డి, ఎస్ఐ ఉమాసాగర్, ఈవో కాంతరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నారాయణరావు, నాయకులు శైలేందర్‌రెడ్డి, మురళి, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వన నర్సరీల పరిశీలన

సారంగాపూర్, మార్చి 5: పెంబట్ల, ధర్మనాయక్‌తండా, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో వన నర్సరీలను మంగళవారం జిల్లా ప్లాంటేషన్ సూపర్‌వైజర్ నరేశ్ పరిశీలించారు. అదనపు ప్రోగ్రాం అధికారి శ్రీలత, సాంకేతిక సహాయకులు శివప్రసాద్, మహేశ్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను వేధిస్తే చర్యలు

జగిత్యాల టౌన్, మార్చి 5: వయోవృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సూరం వేణుగోపాల్ పేర్కొన్నారు. సీఐ వేణుగోపాల్‌ను మంగళవారం జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సీనియర్ సిటిజన్లు జీఆర్ దేశాయ్, గౌరిశెట్టి విశ్వనాథం, సతీశ్ రాజ్, గంగాధర్, యాకూబ్, సత్యనారాయణ, శ్రీనివాస్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలు అందజేత

జగిత్యాల రూరల్, మార్చి 5: పొలాస లోని పొలస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 8న నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని మంగళవారం ఆలయ ఈవో వేణుగోపాల్ ఆయా పార్టీల నాయకులకు, అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు.

ఫిల్టర్ బెడ్ పరిశీలన

జగిత్యాల, మార్చి 5: జిల్లా కేంద్రంలోని ధర్మసముద్రం ఫిల్టర్‌బెడ్‌ను కాకతీయ కెనాల్ నీటితో నింపాలని ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఫిల్టర్‌బెడ్‌ను మంగళవారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతితో కలిసి పరిశీలించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ నాగభూషణం తదితరులున్నారు.

ఉద్యోగులకు ఫిట్‌మెంట్ ఇవ్వాలి

మెట్‌పల్లి, మార్చి 5: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్సీని అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పీఆర్టీయూ నాయకులు శ్రీధర్, రాజు జాదవ్, రాజేంద్రప్రసాద్, గుంటుక సురేశ్, కొమురయ్య పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి శోభాయాత్ర

మల్లాపూర్, మార్చి 5: మండల కేంద్రంలో కనకసోమేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన పదో తరగతి ప్రశ్నాపత్రాలు

ఇబ్రహీంపట్నం, మార్చి 5: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు పదో తరగతి ప్రశ్నాపత్రాలను మంగళవారం పోలీసు బందోబస్తు మధ్య తీసుకువచ్చారు. రూట్ అధికారి, ఎంఈవో ఆనంద్‌రావు, కస్టోడియన్ మధు ఆధ్వర్యంలో భద్రపరిచారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

జగిత్యాల టౌన్, మార్చి 5: విద్యార్థులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. కాగా, శిక్షణను మంగళవారం డీఈవో పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు ఆనందరావు, దేవయ్య, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, పద్మ, విద్య, దేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన గౌడ సంఘం నాయకులు

సారంగాపూర్, మార్చి 5: బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, నర్సింహులపల్లి గ్రామాల గౌడ సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని జగిత